కొమ్మి నేపల్లి గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ధరావత్ అనురాధ ఏకగ్రీవం: మల్లి బాబు యాదవ్

తొలి సమయం, కామేపల్లి డిసెంబర్ 10

కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వర్గాల కతీతంగా గ్రామపంచాయతీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ అందరూ ఏకతాటిపైకి వచ్చి ఏకగ్రీవంగా చేసుకుంటున్నారు. ఈ క్రమంలో కామేపల్లి మండలం కొమ్మి నేపల్లి గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిని ధరావత్ అనురాధ ను గెలిపించడానికి నామినేషన్ల తదనంతరం జరిగిన పరిణామ క్రమంలో రెబల్స్ భానోత్ నరసింహ నాయక్ దారావతులాలు, వార్డు మెంబర్లను ను ఏకతాటిపైకి తీసుకువచ్చి పంచాయతీలో సర్పంచ్ అభ్యర్థిగా ధరావత్ అనురాధ ను ఏకగ్రీవం చేసుకున్నారు . కాంగ్రెస్ పార్టీకి చెందిన ముగ్గురు సర్పంచ్ అభ్యర్థులు 48 వార్డు సభ్యులు బరిలో ఉండటంతో అయోమయం నెలకొన్నది జిల్లా కాంగ్రెస్ నాయకులు కామేపల్లి మాజీ జడ్పిటిసి మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ ఫతే మహమ్మద్ పిఎసిఎస్ అధ్యక్షులు ధనియాకుల హనుమంతరావు, మద్దినేని రమేష్ బాబు తదితరులు కృషి చేశారు. ఈ సందర్భంగా జరిగిన పాత్రికేయుల సమావేశంలో మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రా%శీ% రెడ్డి గోపాల్ రెడ్డి గారి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ నుంచి రెబల్ గా నామినేషన్ వేసిన నరసింహ నాయక్ ను ఒప్పించడం జరిగిందని, 12 వార్డులలో కూడా ఒక అభ్యర్థి మాత్రమే ఉండేటట్లుగా చేయడం జరిగిందని, పార్టీ గీత దాటితే ఎవరికైనా క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు. పార్టీ ఒక కుటుంబం లాంటిదని, కుటుంబంలో చిన్న సమస్యలు వస్తేనే పరిష్కరించుకోలేమని, అలాంటిది ఒక జాతీయ పార్టీలో గ్రామస్థాయిలో పరిష్కరించుకోవడం చాలా ఆనందంగా ఉందని హర్షం ప్రకటించారు.

గ్రామం అంతా ఏకత్రాటిపైకి రావడం ప్రత్యర్థి బలహీనమైన అభ్యర్థి కావడం కాంగ్రెస్ పార్టీకి కలిసి వచ్చింది. సమావేశం అనంతరం జై కాంగ్రెస్ జై జై కాంగ్రెస్ అని ముక్తకంఠంతో నినదించారు. ఈ కార్యక్రమంలో బానోతు నరసింహ నాయక్, ధనియాకుల మాధవరావు జక్కంపూడి వెంకటేశ్వర్లు తోటకూరి భద్రయ్య, ధరావత్ లాలు, దొడ్డ పరమేష్, చల్ల స్వాతి, మేకల మల్లికార్జునరావు, బోడ శ్రీను,గుగులోత్ బావ్ సింగ్,బానోత్ స్వర్ణకుమారి, కొమ్మినేని శ్రీనివాసరావు, షేక్ రబ్బానీ పాషా మొగిలి శ్రీను, మేకల లక్ష్మీనారాయణ, షేక్ మీరంబి బాదావత్ రాజి, భూక్యా అరుణ, బానోత్ రామచంద్రు, మరియు తదితర ముఖ్య కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

వనపర్తిలో ఆహార భద్రతకు భరోసా లేదు

తొలి సమయం, వనపర్తి డిసెంబర్ 10

వనపర్తి లో కల్తీ విక్రయాలపై శాశ్వత పరిష్కారం చూపాలి
ఎక్కడ చూసినా దోపిడి, కల్తీ
ఆకర్షణీయమైన ఆఫర్లు తో దోపిడినిద్రమత్తులో ఫుడ్ ఇన్స్పెక్టర్లు
వనపర్తి లో బయటి ఫుడ్ కు భయపడుతున్న ప్రజలు
అధికారులకు సిగ్గు సిగ్గు

హోటళ్లలో రెస్టారెంట్‌లో అపరిశుభ్రతబయటపడ్డ నిజానిజాలు ఫ్రెండ్స్ కేఫ్ బిర్యాని సెంటర్ ను సీజ్ చేసిన అధికారులు వన పర్తి జిల్లా కేంద్రంలో బాధ్యతగల ఆహార భద్రత అధికారుల వైపల్యం వల్ల సంబంధిత ఫుడ్ ఇన్స్పెక్టర్లు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. అధికారుల నిర్లక్ష్యం వల్లనే వనపర్తి జిల్లా కేంద్రం లో ఎక్కడ చూసినా హోటళ్లలో, రెస్టారెంట్ ల తోపాటు చేపలు, మటన్, చికెన్, కూరగాయల వ్యాపారులు మిల్క్ సెంటర్ల తో పాటు ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, బేకరీ సెంటర్లు, మిర్చి బండ్లు, వివిధ రకాల వ్యాపారస్తులు ఆహార భద్రత నియమాలను పాటించకుండా ప్రజలను అనారోగ్యాలకు గురి చేస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. వనపర్తి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా ప్రధాన రహదారి పక్కనే ఉన్న ఫ్రెండ్స్ కేఫ్ బిర్యానీ యజమాని హోటల్లో శుభ్రత పాటించకుండా మూత్ర విసర్జన మలవిసర్జన చేసి చేతులు శుభ్రంగా కడుక్కోకుండా హోటల్ కు వచ్చిన ప్రజలకు కాలకృత్యాలు తీర్చుకోకుండా ఆహారం అందిస్తున్న సంఘటన సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. వనపర్తి జిల్లా కేంద్రంలో ఈ మధ్యకాలంలో ఎక్కడ చూసినా రోడ్లపై తిను బండారాలు హోటల్లు దుమ్ము దులికి అపరిశుభ్రంగా వ్యాపారం కొనసాగిస్తున్న కూడా సంబంధిత ఆహార భద్రత అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. వనపర్తి జిల్లాతో పాటు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని అనేక పట్టణ ప్రాంతాలలో గ్రామీణ ప్రాంతాల్లో యద్దేచ్ఛగా హోటల్ యజమానులు బిర్యాని సెంటర్, రెస్టారెంట్ తో పాటు భోజన హోటల్లు మిర్చి బండ్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, పానీ పూరి సెంటర్లలో ప్రతినిత్యం నిలువు దోపిడీ చేస్తూ ప్రజల ఆరోగ్యాలను దెబ్బతీస్తూ ప్రజా ఆరోగ్య భద్రతకు గండి కొడుతూ వ్యాపారాలు ఇష్టారాజ్యంగా రోడ్ల పైన దుమ్ము దూళి చెత్త కుళ్ళిపోయిన పదార్థాలు మునిగిపోయిన కూరగాయలు ఆకుకూరలు అమ్ముకుంటూ హోటళ్ల యజమానులు మూడు పువ్వులు ఆరు కాయలు అన్న చందంగా వ్యాపారం కొనసాగిస్తున్న కూడా సంబంధిత బాధ్యత గల ఫుడ్ ఇన్స్పెక్టర్లు, మున్సిపల్ శాఖ అధికారులు, నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు తీవ్రస్థాయిలో విమర్శిస్తున్నారు. వనపర్తి జిల్లా కేంద్రం తెలంగాణ రాష్ట్రంలో అత్యంత అభివృద్ధి చెందిన జిల్లాగా విద్యాపరంగా సామాజికంగా ఆర్థికంగా విస్తరిస్తున్న నేపథ్యంలో విచ్చలవిడిగా రోడ్ల పైన హోటల్లు ఏర్పాటు చేసుకొని ఓట్ల యజమానులు ప్రజలకు నాణ్యతలేని

ఆహారం కల్తీ ఫుడ్ విక్రయిస్తూ ప్రజా జీవితాలతో చెలగాటమాడుతున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా లో గల ఫ్రెండ్స్ కేఫ్ బిర్యాని సెంటర్ యజమాని కాలకృత్యాలు తీర్చుకుంటూ మూత్రశాల, మరుగుదొడ్డికి వెళ్లి వచ్చి శుభ్రం చేసుకోకుండా హోటల్ వచ్చే ప్రజలకు ఆహారం అందిస్తున్న విషయం సోషల్ మీడియాలో వైరల్ అయిన నేపథ్యంలో ఇంతకుముందు కళ్ళు మూసుకున్న ఫుడ్ ఇన్స్పెక్టర్ ఆహార భద్రత అధికారులు మున్సిపల్ శాఖ అధికారులు వెంటనే ఫ్రెండ్స్ కేఫ్ బిర్యానీ సెంటర్ ను తాత్కాలికంగా సీజ్ చేశారు. ఎంతో కాలం నుంచి వనపర్తి జిల్లా కేంద్రంలో ప్రధాన రహదారి నిత్యం రద్దీగా ఉండే ప్రదేశంలో హోటల్ పెట్టుకొని ఉదయం టిఫిన్ లో పూరి పెరుగు అందిస్తూ ప్రజలను ఆకర్షణీయంగా ఆకట్టుకున్న సదరు హోటల్ యజమాని రుచి పేరుతో చుచ్చి శుభ్రత లేకుండా వ్యాపారం కొనసాగిస్తున్న కూడా బయటపడకపోవడం దుర్మార్గం ఎట్టకేలకు సదరు హోటల్ యజమాని మరుగుదొడ్డికి వెళ్లి వచ్చి పూరికి ఉపయోగించే పిండిని తడపడం కూరలు చేయడం వంటలు చేయడం గమనించిన కొంతమంది వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ చేశారు. ఈ ఘటన వనపర్తి జిల్లాలోని ప్రభుత్వ శాఖలో పనిచేస్తున్న ప్రతి ఒక్క అధికారికి ప్రజాప్రతినిధులకు రాజకీయ నాయకుల సిగ్గుచేటని ప్రజలు విమర్శిస్తున్నారు. ఆహార భద్రత నియమాలు పాటించకుండా వనపర్తి లో విచ్చలవిడిగా బాధ్యతగల సంబంధిత అధికారులకు ప్రతినెల మామూళ్లు అందించి ముట్టజెప్పి ఇష్టారాజ్యంగా వ్యాపారం కొనసాగిస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. మరోపక్క హోటళ్లతోపాటు కూరగాయల షాపు యజమానులు,మిల్క్ సెంటర్లు పాలు పెరుగులో కూడా నాణ్యత లేకుండా విక్రయిస్తున్న కూడా పట్టించుకునే నాధుడు దిక్కులేయడానికి విమర్శలు వస్తున్నాయి. పట్టణ ప్రాంతాలలోని ఇంత దుస్థితి దుర్మార్గం ఉంటే గ్రామీణ ప్రాంతాలలో అమాయక ప్రజలు కిరాణం షాపుల్లో వారాంతపు సంతల్లో నట్టేట మోసపోతున్నారని అయినా కూడా అధికారులు దాడులు చేయకపోవడం మొక్కుబడిగా దాడుల్లో నిర్వహించి పేతురు దులుపుకుంటున్నారని విమర్శలు కూడా వస్తున్నాయి. కిరాణం షాపుల్లో కాలం చెల్లిన వస్తువులు నిత్యవసర సరుకులు పట్టణ ప్రాంతాలతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో కూడా విచ్చలవిడిగా విక్రయాలు చేస్తున్న కూడా దిక్కు లేదని ప్రజలు బమ్మెలెత్తుతున్నారు. కిరాణం షాప్ లతోపాటు హోటళ్లలో మరి ముఖ్యంగా చికెన్ సెంటర్, మటన్ సెంటర్లు, చేపల విక్రయాలు రోడ్ల పైన విచ్చలవిడిగా వ్యాపారం చేస్తూ తూకాలలో మోసాలు చనిపోయిన చేపలు కుళ్ళు మాంసం, చనిపోయిన కోళ్లు విక్రయిస్తున్న కూడా దిక్కు దివానలేదు, ఇలాంటి దుర్మార్గమైన వ్యాపారం వనపర్తి జిల్లా కేంద్రంలో జరుగుతున్న కూడా జిల్లా అధికారులు ప్రతినెల లక్షల రూపాయల జీతాలు దండుకుంటూ అవినీతిమయంలో చిక్కుకొని అంతులేని అవినీతి వ్యాపారాన్ని ప్రోత్సహిస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. ఇలాంటి దుర్మార్గమైన సంఘటన పైన జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించాలని లేనిపక్షంలో ప్రజల తిరుగుబాటుకు పూర్తి బాధ్యత వహించక తప్పదని ప్రజలు హెచ్చరిస్తున్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని హోటల్ తో పాటు రెస్టారెంట్, చికెన్ ,మటన్, మిల్క్ సెంటర్లు, కూరగాయల వ్యాపారుల పైన, మిర్చి బండ్ల పైన, ఫాస్ట్ ఫుడ్ సెంటర్ల పైన, టిఫిన్ సెంటర్ల పైన తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడవలసిన బాధ్యత గల అధికార యంత్రాంగం వైఫల్యం వల్లనే ఈ వ్యాపారం అడ్డగోలిగా జరుగుతుందని విమర్శలు వస్తున్నాయి. వీటితోపాటు ప్రభుత్వ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో పాఠశాలల్లో కల్తీ ఆహారం తీసుకొని అనేకమంది విద్యార్థులు అస్వస్థతకు గురైన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. ప్రభుత్వ పాఠశాలలో రెసిడెన్షియల్ పాఠశాలల్లో అధ్వానంగా విద్యార్థులకు నాణ్యతలేని భోజనం కూడా అందిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. వెంటనే వనపర్తి జిల్లా కేంద్రంలోని వ్యాపారుల పైన కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యంగా హోటల్ రెస్టారెంట్ వివిధ రకాల ఆఫర్ల పేరుతో ప్రజలను ఆకర్షించే విధంగా మోసం చేసి దోపిడీ చేస్తున్న వ్యాపారుల పైన శాశ్వత చర్యలు చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

స్థానిక ఎన్నికల నేపథ్యంలో విస్తృతంగా ఫ్లయింగ్ స్క్వాడ్ తనిఖీలు

తొలి సమయం పెబ్బేరు డిసెంబర్ 10

స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఎలక్షన్ కమిషన్ ఆదేశాల ప్రకారం పెబ్బేరు మండల పరిధిలోని గుమ్మడం క్రాస్ రోడ్ లో డిప్యూటీ తాసిల్దార్ శివకుమార్ ఆధ్వర్యంలో ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం గుమ్మడం క్రాస్ రోడ్ దగ్గర విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా శివ కుమార్ మాట్లాడుతూ నిబంధన ప్రకారం ₹ 50,000 కంటే ఎవరు కూడా ఎక్కువ, తీసుకెళ్లరాదని, విలువైన బంగారు వస్తువులు, ఓటర్లను ప్రభావితం చేసే ఇతర వస్తువులను ప్రమాణచేయరాదని, ఎలక్షన్ నిబంధనలను కచ్చితంగా పాటించాలని వాహనదారులకు అవగాహన కల్పించారు.ఈ తనిఖీ కార్యక్రమంలో ఫ్లయింగ్ స్క్వాడ్ బృంద నాయకులు శివకుమార్ ఆధ్వర్యంలో పోలీసులు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

మోడల్ స్కూల్ పెబ్బేర్‌లో ఘనంగా మానవ హక్కుల దినోత్సవం

తొలి సమయం పెబ్బేరు డిసెంబర్ 10

ఈరోజు తెలంగాణ మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కళాశాలలో మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా వివిధ రకాల కార్యక్ర మాలు జరిగాయి ఈకార్యక్రమానికిముఖ్యఅతిథిగా విచ్చేసిన వనపర్తి జిల్లా సీనియర్ సివిల్ జడ్జి మరియు జిల్లా న్యాయ సేవా ధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి వి.రజిని మేడం మాట్లాడుతూ విద్యార్థులకు మానవ హక్కుల ప్రాధాన్యతను వివరించారు. బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలను,బాల కార్మిక వ్యవస్థ ను నిర్మూలిం చడానికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలని ఆమె పిలుపునిచ్చారు. అసిస్టెంట్ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ మెంబర్ శ్రీమతి శ్రీదేవి మాట్లాడుతూ కోర్టు నిర్మాణం ఉచిత న్యాయ సేవ తదితర విషయాలను వివరించారు. మోడల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ తూర్పింటి నరేశ్ కుమార్ మాట్లాడుతూ మానవ హక్కులకు భంగం కలిగించరాదని వాటిని మనం కాపాడాలని దానికోసం



అవసరమైతే న్యాయవ్యవస్థ సహాయం తీసుకోవాలని సూచిం చారు."మానవ హక్కుల ప్రస్తుత స్థితి" అనే అంశంపై నిర్వహిం చిన ఉపన్యాస పోటీల్లో సీనియర్ విజేతలైన ఇందూ ప్రియ, సాయి హర్షిత హన్సిక మరియు జూనియర్ విభాగంలో విజేతలైన తేజశ్రీ నయనికలకు... "మానవ హక్కులు విద్యార్థి" అనే అంశంపై నిర్వ హించిన వ్యాసరచనలో సీనియర్ విభాగంలో విజేతలైన కార్తీక్ హర్షిత భవ్యశ్రీ లకు జూనియర్ విభాగంలో విజేతలైన ప్రవీణ్ దినేష్, సంధ్యారెడ్డిలకు జిల్లా జడ్జి రజిని మేడం గారిచే బహుమ తులను అందించారు. "మానవ హక్కుల ఉల్లంఘన" మరియు "ఫండమెంటల్ రైట్స్" అనే అంశాలపై స్కిట్లను ప్రదర్శించడం జరిగింది. "న్యాయపరమైన జవాబు దారి తనం" అనే అంశంపై గ్రూప్ డిస్కస్ జరిగింది. ఈ చర్చలో కీర్తన జ్యోతి చైతన్య తేజశ్రీ కిరణ్ దీప్తి పాల్గొనడం జరిగింది. వీరికి కూడా జడ్జి గారిచే బహుమతులను అందించారు.

బిఆర్ఎస్ పార్టీలోకి చేరిన యువకులు ,వివిధ పార్టీ కార్యకర్తలు

తొలి సమయం, వనపర్తి డిసెంబర్ 10

గౌరవ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సమక్షంలో స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా పలువురు బి.ఆర్.ఎస్ పార్టీలో చేరారు. అంజనగిరి గ్రామం నుండి 15మంది పి.శ్రీశై లం, బి.రమేష్, బి.శేషకిరణ్ ,పి.కిషోర్ ,పి.శేఖర్, పి.బాలయ్య, బి.నాగరాజు,బి.అంజి,పి.బీసయ్య,జానయ్య,కె.రవి,డాక్టర్.శివ, యాదగిరి,కె.భాను చందాపూర్ గ్రామం నుండి కాటమోని శరత్, బర్ల.శరత్,నాచనహల్లి తండా నుండి కిషన్,రాములు, భాష,సుజాత,గోపాల్ చేరారు. వీరికి గౌరవ నిరంజన్ రెడ్డి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.

హేచ్చు తండా - జీకే తండాలో ఎన్నికల ప్రచార సందడి

తొలి సమయం తొర్రూరు డిసెంబర్ 10

తొర్రురు మండలం హేచ్చు తండా మరియు జీకే తండా గ్రామాల్లో సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో ప్రచార యాత్రలు వేగం అందుకున్నాయి. ఈ క్రమంలో టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి గ్రామాలను సందర్శించి పార్టీ అభ్యర్థుల తరఫున విస్తృతంగా ప్రచారం నిర్వహించారు..గ్రామాల్లో ప్రజలతో మాట్లాడిన ఆమె స్థానిక సమస్యలు, మౌలిక వసతుల అవసరాలు, అభివృద్ధి పనులపై ప్రజల అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఎన్నికల్లో ప్రజలు తమ గ్రామ అభివృద్ధికి తోడ్పడే నాయకత్వాన్ని ఎన్నుకోవాలని ఆమె సూచించారు.. హేచ్చు తండా మరియు జీకే తండా గ్రామాల్లో జరిగిన ఈ ప్రచార యాత్రలో పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు. రాబోయే ఎన్నికల నేపథ్యంలో ప్రచార కార్యక్రమాలు గ్రామాల్లో మరింత ఉత్సాహాన్ని రేకెత్తిస్తున్నాయి..